# COMMUNIST PARTY OF INDIA (MARXIST)

## ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com


**విజయవాడ,**

**తేది : 15మార్చి, 2023.**

**శ్రీ ముఖేష్ కుమార్ మీనా గారికి,**
ఛీఫ్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్, (సి.ఈ.వో)
అమరావతి.

**ప్రచురణార్థం:** సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, ఛీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాం. **– జె.జయరాం,** ఆఫీస్ కార్యదర్శి

**విషయం : తిరుపతిలో రీపోలింగ్ సందర్భంగా దౌర్జన్యంగా వ్యవహరించిన సిఐ చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ...**

**ఆర్యా,**

శాసనమండలి ఎన్నికలలో అక్రమాలు చోటు చేసుకున్న కారణంగా తిరుపతి నగరంలోని బూత్ నెం.233లో రీపోలింగ్ నిర్వహిస్తున్న విషయం మీకు తెలుసు.

రీపోలింగ్ జరుగుతున్న సమయంలో మరలా అధికార పార్టీ ఎంపి, డిప్యూటీ మేయర్, వైఎస్సార్ ఎంఎల్‌సి అభ్యర్థి శ్యాంప్రసాద్ రెడ్డి అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ బూత్‌లో తిరిగారు. దీనిపై పిడిఎఫ్ అభ్యర్థి ఏజెంటు వి.గంగరాజు ప్రశ్నించగా పోలీసులు వారిని నిలువరించకుండా ప్రశ్నించిన పిడిఎఫ్ ఏజెంటుపై దౌర్జన్యం చేసి నెట్టేశారు.

ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసేవిధంగా ప్రజా ప్రతినిధులే వ్యవహరించడం, దానికి పోలీసులు సహకరించడం క్షంతవ్యం కాదు. మీరు ఆ ఘటనపై విచారణ జరిపించి దౌర్జన్యం చేసిన సిఐ చంద్రశేఖర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

**అభివందనములతో...**

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి